# అసలు విషయం!

**- కె. సత్యనారాయణ**

థియేటర్ మెయిన్ గేట్ కు తగిలించబడిన "హౌస్‌ఫుల్" బోర్డును చూచిన మరుక్షణమే నాలో ఉత్సాహమంతా చల్లారిపోయింది.

"అహనా పెళ్ళంట" సినిమా చూచిన నా ఫ్రెండ్సు అంతా ఆ చిత్రంలో హీరో రాజేంద్రప్రసాద్ నటనను తెగ పొగిడేరు. అప్పటినుంచి నాలో "అహనా పెళ్ళంట" చిత్రం చూడాలనే కోరిక ఎక్కువయింది. ఇవాళ ఇంట్లో మారాం చేసి అన్నయ్యతో బయలుదేరి ఎంతో ఉత్సాహంగా ఉరకలు వేస్తూ థియేటర్ కి వచ్చాను. కాని ఏం లాభం? థియేటర్ నిండిపోయింది.

"ఊఁ." నీరసంగా నిట్టూర్చాడు మా అన్నయ్య.

"మనం ఇంకా కొంచెం ముందు రావలసిందన్నయ్యా" అన్నాను నొచ్చుకొంటూ

"పోనీలే శాంతీ, ఇంకొకసారి రావచ్చులే.... పద.... ఇంకే సినిమాకయినా పోదాం.... ఆలస్యం చేస్తే అదికూడా హౌస్‌ఫుల్ అవుతుంది." అన్నాడు అన్నయ్య రుమాలుతో ముఖం తుడుచుకొంటూ,

"అలాగే పదని" నిస్పృహగా అని ఇద్దరం వెనుకకు తిరిగి మూడు అడుగులు వేశాం.

---

పోయాను.

ఈ ఉత్తరం మీకు అందుతుందనే నమ్మకంతోనే వ్రాస్తున్నాను....

ఇంతే సంగతులు
మీ అల్లుడు
శంకరం

ఉత్తరం ముగించి నాగయ్యవైపు చూశాడు అలీఖాన్. కుప్పలా కూలిపోయాడు నాగయ్య అప్పటికే.

చీకటి తనడ్యూటి తాను చేసుకుంటు చిక్కబడుతూవుంది.

★

"ఏమండీ" వెనకనుంచి ఎవరో వ్యక్తికంఠం విని, ఇద్దరం ఒక్కసారే వెనుకకు తిరిగాం....

ఆ వ్యక్తి చేతిలో సినిమా టికెట్స్ ఉన్నాయి. అతను ఇంచుమించు మా అన్నయ్య వయస్కుడే.

"ఏమండీ! నాదగ్గర రెండు టికెట్స్ ఉన్నాయి. తీసుకుంటారా —"

అతని మాటలు నాలో ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ఎందుకనో అన్నయ్య సంశయంగా అతనివంక చూస్తుంటే...

"నేనేమీ టికెట్స్ బ్లాక్ అమ్ముకొనేవాడ్ని కాదండి. మీకు టికెట్స్ రేటుకే ఇస్తాను."

"మా ఫ్రెండ్సు పిక్చర్ కొస్తామని చెప్పి హ్యాండ్ ఇచ్చారండి. వాళ్ళు నిజంగా వస్తారనుకొని నేను ముందుగా టికెట్స్ తీసేశాను. అవతల సినిమా స్టార్టు అయిపోయింది. ఇంకా వాళ్ళు రాలేదండి" అన్నాడతను.

వెంటనే అన్నయ్య జేబులోంచి డబ్బుతీసి అతనికిచ్చి టికెట్స్ తీసుకొని "థాంక్స్" చెప్పాడు అతనికి.

"వేగంగా నడువు అన్నయ్యా. సినిమా స్టార్టు అయిపోయిందట" అని నడక వేగం హెచ్చించాను థియేటర్ లోకి.

మా వెనుకే అతను కూడా వచ్చాడు.

మేము థియేటర్ లోకి వచ్చేసరికి, సినిమా టైటిల్సు అవుతున్నాయి. ఒక కుర్రవాడు టార్చిలైట్ పట్టుకొనివచ్చి, మా టికెట్స్ పైనున్న నంబర్ గల సీట్ లో మమ్మల్ని కూర్చోబెట్టాడు.

మా అన్నయ్య ప్రక్కన నేను, నా ప్రక్కన మాకు టికెట్లు అమ్మినతను కూర్చున్నాడు. అతని ప్రక్కన నేను కూర్చోవడం నాకు కాస్త ఇబ్బంది కలిగింది. అన్నయ్యను నా సీటులోకి రమ్మని నేను అన్నయ్యసీటులోకి వెళదామంటే అన్నయ్య కూర్చున్న ప్రక్క సీటులో హిప్పీక్రాప్ లో వున్నాడొకడు వాడిముఖం చూస్తేనే తెలుస్తుంది. ఒకటో రకంపోకిరివాడని. ఇక చేసేదిలేక అలాగే కూర్చొని సినిమా చూడటంలో లగ్నమయ్యాము.

సినిమా జోరుగా సాగిపోతుంది. కుర్చీహేండ్ పై ఉన్న నాచెయ్యిపై స్పర్శ తగిలి, ఉలిక్కిపడి ప్రక్కకు చూశాను.

"సారీ" అన్నాడు మాకు టికెట్లు అమ్మినతను.

సినిమామైకంలోపడి అప్రయత్నంగా అతనిచెయ్యి నాచెయ్యిపై పడిఉంటుంది. అని సరిపెట్టుకొని కుర్చీహేండ్ పైనున్న నాచెయ్యిని తీసేశాను.

ఇంటర్వెల్ అయ్యింది. బయటకు వెళ్ళేవారు వెళుతున్నారు. వెళ్ళనివాళ్ళు తమతమ సీట్లలోనే కూర్చొని అప్పటి వరకూ చూసిన సినిమాపై కామెంట్ చెప్పుకుంటున్నారు. మాకు టికెట్లు అమ్మినతను బయటకు వెళ్ళిపోయాడు. మా అన్నయ్య నేను సీట్ నుంచి కదలకుండా మేముకూడా సినిమాలపై కామెంట్ చెప్పుకోవడం మొదలెట్టాం....

కొంతసేపటికి బెల్ మ్రోగింది. వెలుపలి జనమంతా థియేటర్‌లోకి వచ్చి తమ స్థలాలలో కూర్చుంటున్నారు. స్క్రీన్‌పై అడ్వర్‌టైజ్‌మెంట్ స్లయిడ్స్ పడుతున్నాయి.

ఇంతలో నా ప్రక్కన తను వచ్చి కూర్చున్నాడు.

సినిమా బిగిన్ అయి రెండు నిమిషాలు గడిచిందో లేదో నా భుజంపై తట్టాడు అతను. నాకు చిర్రెక్కింది. కోపంతో అతనివంక చూశాను అతను ఏమీ తెలియనట్టు సినిమా చూస్తున్నాడు వెధవ!

వెధవని అడిగి మాటలతో దులిపేద్దామనుకున్నాను. కాని వాడు నా భుజాలపై చేయివేయటం నేను కళ్ళతో చూడలేదు. ఈ వెధవ ఇలాంటివె వేషాలు వేయటానికే కాబోలు నా ఫ్రెండ్స్ హెండ్ ఇచ్చారని టిక్కెట్స్ నాకు అమ్మాడు.

హాలులో జనం గొల్లుమన్నారు. నా దృష్టిమనస్సు స్క్రీన్‌మీదకు మళ్ళించాను హీరో తాగుబోతులా నటిస్తూ ముద్దముద్దగా డయలాగ్స్ చెబుతుంటాడు.

ఒక నిముషం గడిచింది. మరలా నా జడలో పూలు లాగాడు. చటుక్కున ప్రక్కకు తిరిగాను. వాడి ఒడిలో నా జడలోని మల్లెపూలు పడిఉన్నాయి నా కోపం అవధులు దాటింది ఎంత ధైర్యం వెధవకి మా అన్నయ్య నా ప్రక్కనుండగానే నాతో సరసాలాడుతాడా? ఉక్రోషంగా అనుకొని వెంటనే వాడి చెంప చెళ్ మనిపించాను, ఆ శబ్దానికి మా అన్నయ్య నా వైపు తిరిగి విభ్రాంతిగా చూశాడు. నేను జరిగిందంతా అన్నయ్యకు చెప్పేశాను. దాంతో "రాస్కెల్" అంటూ చివ్వున లేచి నాతో ఏదో కోపంగా అంటున్న వాడి రెండో చెంప కూడా చెళ్ మనిపించాడు అన్నయ్య. దాంతో వాడు రెచ్చిపోతూ మా అన్నయ్య కాలర్ పట్టుకొని తిరగబడ్డాడు అంతలో ప్రక్కనున్నవాళ్ళు కలుగచేసుకొని ఇద్దర్నీ విడదీసి ఏం జరిగిందని అడిగారు. మా అన్నయ్య వాళ్ళకు చెప్పాడు.

"అబద్ధం సార్! ఆమెను నేనేం చెయ్యలేదు సార్" అన్నాడు వాడు

"నువ్వేంచెయ్యకుండా ఆమె జడలో పూలు నీ ఒడిలోకి ఎలా వస్తాయోయ్?" అన్నాడు వాడి పక్కన కూర్చున్న ఎవడో ఉత్తముడు

"మీరు నామాట నమ్మకపోతే నేనేం చెయ్యను?" అన్నాడు ఎంతో బుద్ధిమంతుడిలా

"వెధవవేషాలు వెయ్యకుండా నోరు మూసుకొని కూర్చో..." నా ప్రక్కన నుంచి కోపంగా అన్నాడు అన్నయ్య.

ఆ దెబ్బతో సినిమా ముగిసేవరకూ వాడు కిక్కురుమనలేదు. సినిమా ముగిసీ ముగియకముందే వెళ్ళిపోయాడు వాడు.

అన్నయ్యా నేను థియేటర్ నుంచి బయటపడుతుండగా "హాయ్! శారతి" వసంత పిలుపు విని వెనుకకు తిరిగాను.

వసంత, ఆమె వదిన నా దగ్గరకొస్తున్నారు.

"నువ్వు పిక్చరుకొచ్చావేంటే...?" అడిగింది వసంత.

"ఆఁ!" అన్నాను,

"ఏమిటే సినిమా మధ్యలో ఆ గొడవ?"

అడిగింది వసంత

"ఓ అదా...." అని జరిగిందంతా చెప్పాను

"మ ంచిపని చేశావ్ బాగా బుద్ధి చెప్పావు వెధవకి" అని కొనియాడింది. నన్ను, మా అన్నయ్య, నేను, వసంత, ఆమె వదిన కలిసి ఇంటికి దారిపట్టాం

o o o

ఆ మర్నాడు కాలేజీలో వసంత చెప్పిన మాటలు విని తెల్లబోయాము.

సినిమా థియేటర్‌లో నా భుజం తట్టింది, నా జడలో పూలు లాగింది, మాకు టికెట్స్ అమ్మిన తను కాదట, నా వెనుకే సీటులో కూర్చున్న వసంత లాగిందట.

ఇంటర్వెల్‌లో నన్ను గుర్తించి తమాషాగా నా భుజం తట్టిందట. అయితే నేను వసంతను గమనించలేదని మరలా నా తలలో పూలు లాగిందట. అప్పుడు కూడా వసంతని గమనించకుండా నా ప్రక్కతన్ని అనుమానించి అతని చెంప పగలగొట్టాము. తరువాత మా అన్నయ్య కూడా కొట్టాడు అతన్ని. ఇక అప్పుడు వసంత నిజం చెబితే నేను, మా అన్నయ్య అవమానపడతామని చెప్ప లేదట. అందుచేతే వసంత తనకేమో తెలియనట్టు సినిమా వదిలాక మమ్మల్ని కలుసుకుంది. అప్పుడు కూడా ఈ సంగతి నాకు చెప్పలేదు. చెప్తే .... మా అన్నయ్య కోప్పడతాడని వసంతకి భయం వేసిందట.

థియేటర్ నిండి పోయిందనే నిరుత్సాహంతో వెనుకకు వచ్చేస్తున్న మాకు టికెట్స్ అమ్మి మా నిరుత్సాహాన్ని పోగొట్టిన అతనికి ఆ విధంగా కృతజ్ఞత చెప్పుకున్న కృతఘ్నులం!

★

చిట్కా !

స్టేషనులో దిగిన ఓ పెద్దమనిషి, ప్లాట్‌ఫారమ్మీంచి బిగిరాకే తగిలని ఓవాడు మూలనున్న రిని పిలిచి—ండిమ

"ఏమయ్యా సికింద్రాబాద్ ప్యారడైజ్ థియేటరు దగ్గరికి ఏం తీసుకుంటావు" అవడిగాడు.

"అయిదురూపాయలు ఇప్పించండి సార్."

"మరి ఈ పెట్టెకో...."

"దానికేటిలేండి బాబు,ఏం తీసుకోనండి."

"గుడ్... నేనసలు రిక్షా ఎక్కాలనుకున్నదే దీనికోసం. ఇదొక్కటే యిందులో పెడతా. నేనడిచొస్తా నద పోపి...."

రిక్షావాడు గుడ్లప్పగించాడు.

— మంత్రివాది మహేశ్వర్